క్లుప్తంగా

ఆసరా పింఛన్లు పెంచాలి

తుంగతుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆసరా పింఛన్లు తక్షణమే పెంచాలని వీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం శ్రీరాములు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వికలాంగులు, వితంతువులు, వృద్ధాప్య, ఒంటరి మహిళలకు పెన్షన్లు పెంచకపోవడం దారుణమన్నారు. ఈ నెల 14న సూర్యాపేటలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు ప్రతి వికలాంగుడు, ఆసరా పెన్షన్‌దారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ మండల నాయకులు చెడుపాక చంద్రయ్య, జలగం సైదులు, అరవింద, రాములు, యాదగిరి పాల్గొన్నారు.

ఎన్నికలు నిర్వహించాలి



మాట్లాడుతున్న బొల్లం అశోక్

సూర్యాపేట అర్బన్ : గొర్రెలు, మేకల సహకార సంఘం (సొసైటీ) ఎన్నికలు వెంటనే నిర్వహించాలని జీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బొల్లం అశోక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని వృత్తిదారుల భవన్‌లో జరిగిన జీఎంపీఎస్ జిల్లా కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు వజ్జ వినయ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు కంచుగట్ల శ్రీనివాస్, నాయకులు వీరబోయిన రవి, రాగం నాగరాజు యాదవ్, గుండాల లింగయ్య యాదవ్ పాల్గొన్నారు.

విచారణ జరపాలి



మాట్లాడుతున్న వీరబోయిన లింగయ్య

సూర్యాపేటటౌన్ : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల రీజినల్ కోఆర్డినేటర్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రీజినల్ కోఆర్డినేటర్ గెస్ట్ లెక్చరర్లను తన ఇష్టం వచ్చినట్లు తొలగించి రిక్రూట్‌మెంట్ చేసుకుంటున్నారని ఆరోపించారు.

సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

చివ్వెంల : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 14 నుంచి చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలని టీవీఏసీ సూర్యాపేట సబ్ డివిజన్ నాయకుడు యల్కపల్లి సైదులు కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరించారు. యూనియన్లకు సంబంధం లేకుండా ప్రతి ఆర్టిజన్ సభ్యుడు సమ్మెలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కోల సంపత్, కోడి మహేష్, పిట్ట శ్యాంసుందర్ రెడ్డి, రాంరెడ్డి, భిక్షం, ఇబ్రహీం పాల్గొన్నారు.

అనాథ బాలురకు చేయూత

ఆత్మకూర్ (ఎస్) : తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన బాలురను గురువారం మండల విద్యాధికారి ధారాసింగ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నెమ్మికల్‌లోని విద్యాత్రి కార్పొరేట్ పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనాథ బాలలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని, వారికి ఉచిత నాణ్యమైన విద్యను అందించి ఉన్నతులుగా తీర్చిదిద్దుతామని అన్నారు. అదే విధంగా ప్రాణదాతలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ బాలలకు నిత్యావసర వస్తువులు, రూ.5వేల నగదు ఎస్‌ఐ శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా ఇప్పించారు.



బాలురను పాఠశాలలో చేర్పిస్తున్న ఎంఈఓ

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



తుంగతుర్తి : గురువులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే సంకినేని



సూర్యాపేట : గురువులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

తుంగతుర్తి : గురుపౌర్ణమి అనేది గురువులను పూజించే ఒక పవిత్రమైన రోజు అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో గురుపూజోత్సవం సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, అయ్యప్ప గురుస్వాములను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కాప రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, వివిధ మండలాల అధ్యక్షులు వేల్పుల బంగారు రాజు, కూర శంకర్, చాడా మంజుల రెడ్డి, గాజుల మహేందర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతం సాగర్ యాదవ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాలవరపు సంతోష్, కాసం మల్లయ్య, ఓరుగంటి అంతయ్య, మిట్టగడుపుల పురుషోత్తం, మేనేని మాధవరావు, అయ్యప్ప గురు స్వాములు గుజ్జ నరేందర్, ప్రతాప్, సత్యం బీజేపీ నాయకులు రఫీక్, శివ, సాయికృష్ణ, కాశీనాథ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యాలయంలో గురుపౌర్ణమి

సూర్యాపేట : బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా శ్రీలతారెడ్డి వేద వ్యాస మహాముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలు రంగాలలోని వృత్తి నైపుణ్యులు, గురువులు శ్రీరామ కవచం నాగయ్య శాస్త్రి, చిట్టి నాగరాజు, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, పేరిణి వెంకట్, గూడూరు నాగేశ్వరరావు, తోటా నాగమణి, ఈపూరి సుదర్శన్, పగిడిమర్రి కేశవులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ కనగాల నారాయణ, చలమల నరసింహ, రుక్మారావు, కనగాల వెంకటరామయ్య, నూనె సులోచన, గజ్జల వెంకటరెడ్డి, తుక్కాని మన్మథ రెడ్డి, తీకుళ్ల సాయిరెడ్డి, బండపల్లి పాండురంగాచారి, బొలిశెట్టి కృష్ణయ్య, దోసకాయల ఫణినాయుడు, దాసరి వెంకన్న యాదవ్ పాల్గొన్నారు.

యోగా గురువులకు సన్మానం

ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగాను అలవాటు చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని యోగా ప్రచార సమితి తెలంగాణ అధ్యక్షుడు ప్రసాద్, బ్రాహ్మణ కల్యాణ మండపం అధ్యక్షుడు చకిలం రాజేశ్వరరావు, సంత్ నిరంకార్ సంస్థ అధ్యక్షులు కడారి సరళ, ప్రముఖ వైద్యుడు డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో గురుపౌర్ణమి (వ్యాస పూర్ణిమ) సందర్భంగా యోగా గురువులు చాడపాపిరెడ్డితోపాటు సుధాకర్, సుదర్శన్ రెడ్డి, మమతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు భాస్కరాచారి, వల్కి లింగయ్య, గోరంట్ల శ్రీనివాస్, మల్లారెడ్డి, బాణాల శ్రీనివాస్ మధు, కృష్ణారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సుధీర్, సైదులు, లింగయ్య, కళ్యాణి, సుజాత, రజిత, శ్రీదేవి, సుజాత, దివ్య, ధనలక్ష్మి, జయలక్ష్మి, మంజుల, లక్ష్మి, మాధవి, శ్రీలత, శ్రీనాథ్, శ్రీనివాసచారి, వీరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో రిటైర్డు ఉపాధ్యాయుడు రాంరెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

చివ్వెంల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వివేకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువా, మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివేకా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తీకుళ్ల సాయిరెడ్డి, ఎంఈఓ కళారాణి, ఉపాధ్యాయులు శైలజ, యామా రమేష్, నిర్మల, నాగలక్ష్మి, రజితారెడ్డి, శేరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : గురు పౌర్ణమి సందర్భంగా తిరుమలగిరిలోని సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు కిరణ్ శర్మ ప్రత్యేక అర్చన కార్యక్రమాలు నిర్వహించారు.

రిటైర్డు ఉపాధ్యాయులకు సన్మానం

గురు పౌర్ణమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రిటైర్డు ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. రిటైర్డు ఉపాధ్యాయులు సంకెపల్లి రాంరెడ్డి, కె.కొమురెల్లిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండ సోమయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దీన్ దయాళ్, జిల్లా కార్యదర్శి యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మూల వెంకట్‌రెడ్డి, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు సంతోష్‌నాయక్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, రూపని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగా షిరిడీ సాయి మందిరంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. అలాగే భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మందిర వ్యవస్థాపకుడు కడియం రామచంద్రయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, గుంటూరు జిల్లా మైన్స్ ఏజీ కిశోర్ బాబు, బీజేపీ మండల అధ్యక్షుడు కూర శంకర్, దీన దయాళ్, యాదగిరి, బైరబోయిన నాగయ్య, మారపాక రాములు, జిన్న అశ్విన్, బింగి రమేష్, అర్చకుడు గడ్డం గిరిసాయిరాం, భక్తులు పాల్గొన్నారు.

గురువులు, కళాకారులు, అర్చకులకు సన్మానం

గురుపౌర్ణమి సందర్భంగా అర్వపల్లిలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో గురువులు, ఆలయ అర్చకులు, కళాకారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి సన్మానించారు. సన్మానం పొందిన వారిలో జైభీం కళాకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిప్పలపెల్లి మల్లేష్, వివిధ ఆలయాల అర్చకులు అర్వపల్లి పవన్‌కుమార్, గడ్డం గిరిసాయిరాంతో పాటు కళాకారులు, గురువులు ఉన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య, జాజిరెడ్డిగూడెం, నాగారం మండల అధ్యక్షులు కూర శంకర్, కుంభం కరుణాకర్, మారపాక రాములు, బైరబోయిన నాగయ్య, జిన్న అశ్విన్, బింగి రమేష్, మేకల శ్రీనివాసరెడ్డి, సుజాత, కృష్ణయ్య, దీనదయాళ్, యాదగిరి, వెంకటేశ్వర్లు, సోమయ్య, వెంకన్న పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : లింగాల గ్రామ శివారులో గ్రామానికి చెందిన ఇరువంటి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ దత్త కుటీర్‌లో గురువారం పౌర్ణమిని పురస్కరించుకొని మాతృపూజ, శ్రీ దత్తస్వామికి పంచామృత అభిషేకం, రథోత్సవం, గురుపూజ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేశారు. అనంతరం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కంచర్ల బాబుల్‌రెడ్డి–రమణ దంపతులు అన్నదానం నిర్వహించారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని సాయినగర్‌లో ఉన్న సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం కాకడ హారతి, అభిషేకం, గురుపూజ, పాదపూజ, అష్టోత్తర పుష్పార్చన, మధ్యాహ్నం హారతి, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుగ్గిళ్ల రామాచార్యులు, ధర్మకర్త బాలాజీ, భక్తులు గిరి, మహేందర్, సంజీవ పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : లింగాలలోని శ్రీ దత్త కుటీర్‌లో దత్తస్వామి రథోత్సవం..



సూర్యాపేట : గురువులను సన్మానిస్తున్న యోగా ప్రచార సమితి సభ్యులు



చివ్వెంల : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వివేకానంద ఫౌండేషన్ సభ్యులు



తిరుమలగిరిలోని సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



తుంగతుర్తి : సాయినగర్‌లోని సాయిబాబా గుడిలో అన్నదానం నిర్వహిస్తున్న భక్తులు

సీఎం సభను విజయవంతం చేయాలి

● ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

తుంగతుర్తి : తిరుమలగిరి మండలంలో జరిగే ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి సభను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేసే రేషన్ కార్డుల ప్రక్రియను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడ నుంచే ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి మండలం నుంచి 5 వేలకు పైబడి జన సమీకరణ చేయాలని కోరారు. తుంగతుర్తి మండలం నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు. మండలంలో 140 సంవత్సరాల క్రితం నిర్మించిన కేతిరెడ్డి వాగుకు మరమ్మతులు చేయడానికి రూ.180 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు మారగాని వెంకటయ్య, రేగడి రవి, అజయ్, నల్లు రామచంద్రారెడ్డి, రుద్ర రామచంద్రు, సంజీవ, బానోతు వెంకన్న, కొండరాజు, గంగరాజు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఈనెల 14న తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలుమల్ల యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొబ్బిలి వెంకన్న, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి, తాళ్ల సురేష్‌గౌడ్, కుతిబుద్దీన్, బర్పటి ఉపేందర్ పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రజలందరి అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఈ నెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి సభ విజయవంతానికై గురువారం మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ, మాజీ జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటరు నమోదులో బీఎల్‌ఓలు కీలకం



నూతనకల్ : బూత్‌లెవల్ అధికారులతో అదనపు కలెక్టర్ రాంబాబు

నూతనకల్ : ఓటరు నమోదు కార్యక్రమంలో బీఎల్‌ఓలదే ప్రధాన పాత్ర అని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూత్ లెవల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఆయన తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించడం వల్ల ఓటర్లు సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకుంటారని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి అర్హత కలిగిన వారిని ఓటరుగా నమోదు చేయడంతోపాటు చనిపోయిన వారి పేర్లను విధిగా తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, నాయబ్ తహసీల్దార్ వంశీ, రెవెన్యూ సిబ్బంది, బూత్‌లెవల్ అధికారులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఓటరు జాబితాను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. గురువారం స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మండల కేంద్రంలోని రైతు వేదికలో ఓటర్ నమోదు, సవరణలపై బీఎల్‌ఓలకు ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటరు నమోదులో బీఎల్‌ఓల పాత్ర కీలకమైనదని అన్నారు. 18సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించి ఓటు హక్కును నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. అదే విధంగా మరణించిన వారిని గుర్తించి ఓటర్ జాబితా నుంచి తొలగించాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అయేషా ఫర్వీన్, డీటీ కంఠమయ్య, బీఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు సరళ పదాల పుస్తకం ఆవిష్కరణ

సూర్యాపేటటౌన్ : రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు మామిడి వెంకటయ్య రచించిన సరళ పదాల పుస్తకాన్ని గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈఓ అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మామిడి వెంకటయ్య రచించిన సరళ పదాల పుస్తకం కింది స్థాయి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భాషను సులభంగా నేర్చుకోవడానికి వీలు కలుగుతుందని, పుస్తకంలోని చిత్రాలు చాలా ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు మామిడి వెంకన్న, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, సెక్టోరియల్ అధికారి దేవరశెట్టి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డీఈఓ అశోక్

ఇందిరా మహిళా శక్తిపై కళాజాత

ఆత్మకూర్(ఎస్) : ఇందిరా మహిళా శక్తి సంబరాలపై సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కందగట్ల గ్రామంలో గురువారం కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ మహిళలకు సాధికారత, 22 జిల్లాలలో ఇందిరాక్రాంతి భవనాలకు రూ.110 కోట్ల మంజూరు, 18 వేల మంది వికలాంగులకు స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, పెట్రోల్ బంకులు నెలకొల్పటంతో పాటు స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్ కుట్టడం తదితర కార్యక్రమాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీ చందు, యాదగిరి, సుధాకర్, సాంస్కృతిక కళాజాత సారథి సభ్యులు పాలకుర్తి శ్రీకాంత్, గడ్డం ఉదయ్, దప్పు శంకర్, పాత ఉపేందర్, మంజుల, రాధా, సమభావన సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గురువారం జలాల్‌పురం గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మధుసూదన్ మాట్లాడారు. ప్రభుత్వం మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తుందని, మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ నాగరాజు, సీసీ విజయలక్ష్మి, కళాకారులు సాయి, లక్ష్మి, ప్రియాంక, స్రవంతి, ప్రియదర్శిని, శిరీషా, ఇంద్రజ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని మాచారం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబురాలపై సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా కళాబృందం ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం అజయ్‌కుమార్, సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు పాలకుర్తి శ్రీకాంత్, గడ్డం ఉదయ్, దప్పు శంకర్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, మహిళలు పాల్గొన్నారు.



తిరుమలగిరి : మాట్లాడుతున్న కళాకారులు

అర్వపల్లి : జీవనోపాధిని మెరుగుపరిచి మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం తగిన చేయూత అందిస్తోందని అర్వపల్లి సంఘ బంధం అధ్యక్షురాలు మేకల సునీత అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా స్థానికంగా సంఘ బంధం ఆధ్వర్యంలో గురువారం మహిళా సంఘాల సభ్యులకు సమావేశం నిర్వహించారు. బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాలు, వడ్డీలేని రుణాలపై మహిళలకు వీఓఏ కృష్ణకుమారి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సంఘ బంధం కార్యదర్శి రమణ, కోశాధికారి సుకన్య, సంధ్య, వీరమ్మ, నర్సమ్మ, మంజుల పాల్గొన్నారు.

నాగారం : ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం శోభారాణి అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ వెన్నెల నాగరాజు, కళాకారులు పాల్గొన్నారు.

పౌరుల సహకారంతోనే పరిశుభ్రత సాధ్యం

● మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి

సూర్యాపేట అర్బన్ : పౌరుల సహకారంతోనే పరిశుభ్రత సాధ్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. గురువారం స్థానిక 35వ వార్డులో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో నివాస ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిలిచిన నీటిని తొలగించడంలో, తాగునీటి భద్రతలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అప్పగించాలని తెలిపారు. శిథిల భవనాలను వదిలిపెట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, ప్రమాదాలను ముందుగానే నివారించుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రజల సహకారం లేకుండా ఆరోగ్యకరమైన నగరం నిర్మించలేమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, వార్డు ఆఫీసర్ బుగ్గ ప్రశాంత్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, టీఎంసీ శ్వేత, సయ్యద్ సమ్మి, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.



35వ వార్డులో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి

వైభవంగా సుదర్శన హోమం

చివ్వెంల : ఆషాఢ మాసం సందర్భంగా చివ్వెంల మండల పరిధిలోని ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో గురువారం సుదర్శన సహిత లక్ష్మీ నారసింహ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితుడు శ్రీమాన్ కిరణ్ కుమారాచార్యులు మంత్రోచ్చరణతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. హోమం జరిపించారు. కార్యక్రమంలో అర్చకులు లోకా చార్యులు, స్వామి నాథ చార్యులు, సూర్య ప్రకాశ్ శాస్త్రీ, భక్తులు పాల్గొన్నారు.

లక్షమందితో సీఎం సభ

అర్వపల్లి : తిరుమలగిరిలో ఈ నెల 14న లక్షమందితో సీఎం బహిరంగ సభ జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి అన్నారు. గురువారం అర్వపల్లిలో పార్టీ మండల ముఖ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కుంట్ల సురేందర్‌రెడ్డి, వేల్పుల రమేష్, దాసరి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : తిరుమలగిరిలో 14న జరిగే సీఎం సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో పసుపులేటి వెంకట్‌రెడ్డి, కన్నెబోయిన వెంకటభిక్షం, తదితరులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులను ఆదుకోవాలని వినతి

నూతనకల్ : మండల కేంద్రంలో చిరువ్యాపారులను ఆదుకోవాలని గురువారం తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావుకు చిరువ్యాపారులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య మాట్లాడారు. రోడ్ల వెంట తోపుడుబండ్లు పెట్టుకొని పండ్లు అమ్ముతూ జీవనోపాధి కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. గత రెండు రోజుల క్రితం గ్రామ పంచాయతీ వారు తోపుడుబండ్లను తొలగించడం వల్ల వ్యాపారులకు తీవ్రనష్టం ఏర్పడి, వారి జీవితాలు వీధిన పడ్డాయని అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు దాసరి శ్రీనివాస్, ఆదర్శ తోపుడు బండ్ల యూనియన్ నాయకులు కనకం వెంకటమ్మ, బిందు, భద్రమ్మ, శ్రీహరి, గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలకు హద్దుల పరిశీలన

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలోని పెద్ద చెరువు, పెద్దగుట్ట హద్దులను తహసీల్దార్ అమీన్ సింగ్ గురువారం ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ద చెరువు హద్దులు, సర్వే నంబర్ 759, పెద్దగుట్ట సరిహద్దులతోపాటు శిఖం భూములు, ప్రభుత్వ భూములను పరిశీలించారు. ప్రభుత్వ భూములకు త్వరలో హద్దులు ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ నగేష్, ఏఈ రామారావు, శ్రీకాంత్, మండల సర్వేయర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

మెటీరియల్ అందజేత

ఆత్మకూర్ (ఎస్) : ఏపూరు పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలకు గురువారం టీపీయూఎస్ ఆధ్వర్యంలో తెలుగు పలక (పద మాలిక) మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ధారాసింగ్ మాట్లాడారు. తెలుగు పలక పుస్తకాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు అభ్యాసనం చేయించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బాసిత్, టీపీయూఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఈఈగా సత్యనారాయణ

తిరుమలగిరి : నీటిపారుదల శాఖ తిరుమలగిరి డివిజన్–2 ఇన్‌చార్జ్ ఈఈగా సత్యనారాయణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఆయనను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు పాల్గొన్నారు.


కల్తీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

నూతనకల్ : కల్తీ కల్లుకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని కూకట్‌పల్లి కల్లు డిపోలలో కల్తీ కల్లుకు పాల్పడడంతో ఆరుగురు వ్యక్తులు చనిపోయారని, మరికొంత మంది అస్వస్థతకు గురయ్యారని ఆయన తెలిపారు.

ఎక్సైజ్ అధికారుల తనిఖీ

అర్వపల్లి : కూకట్‌పల్లిలో కల్తీ కల్లు ఘటన నేపథ్యంలో గురువారం కాసర్లపహాడ్ గ్రామంలో తాటిచెట్ల వద్ద ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గీత కార్మికుల వద్ద కల్లు శాంపిల్ సేకరించారు. కల్తీ కల్లు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్‌ఐ జయప్రకాష్, సిబ్బంది నవీన్, కల్యాణి, గీతకార్మిక సంఘం అధ్యక్షుడు యాదగిరిగౌడ్, అంజయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రేరణ కలిగించడమే లక్ష్యం



మాట్లాడుతున్న మిర్యాల సుధాకర్

సూర్యాపేట : లక్ష మంది విద్యార్థులకు ప్రేరణ కలిగించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కృషి చేస్తుందని లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షుడు మిర్యాల సుధాకర్ తెలిపారు. గురువారం పట్టణంలోని సిటీ టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. డిస్ట్రిక్ట్ గ్లోబల్ మెంబర్‌షిప్ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లయన్స్ క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ నిపుణుడు పూర్ణ శశికాంత్, జోన్ చైర్మన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి గుండా లక్ష్మయ్య, కోశాధికారి పాశం అనంతరావు, వాంకుడోతు వెంకన్న, పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ మురళీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి మృతి

నూతనకల్: తాటిచెట్టు పైనుంచి జారిపడి గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన నూతనకల్ మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాల గ్రామానికి చెందిన గీత కార్మికుడు అనంతుల లింగయ్య(50) రోజుమాదిరిగా గురువారం సాయంత్రం కల్లు గీసేందుకు గ్రామ పరిధిలో తాటిచెట్టు ఎక్కుతుండగా.. ప్రమాదవశాత్తు జారి కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. చుట్టుపక్కల రైతులు గమనించి విషయాన్ని లింగయ్య కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.